

# వాణి నా రాణి

"**వాణి** నా రాణి అని అలనాడు పిల్లలమఱ్ఱి పిన వీరభద్రుడే అనగలిగాడు." సభ్యులలో ఒకడు ఉవాచ.

"ఇంకోనాడు మా పాణి కూడా అన్నాడండోయ్." సస్పెన్సు ఘోష.

"అదెలాగ?" "పచ్చి అబద్ధం." "మరి కొయ్యకు, గురూ!" "ఎవరా పాణి? ఏమాకథ?" లాంటి వ్యాఖ్యలు, విమర్శలు బయలుదేరాయి.

మిస్టరు సస్పెన్సు కథ చెప్పడానికి గొంతు సవరించుకుని సిగరెట్టు ముట్టించాడు.


ఈగల్నా మూగారు పై విమర్శకులు, వ్యాఖ్యాతలు.

"పాణి లసలు పేరు సారంగపాణి. ముద్దుపేరు మణి. అబద్ధంపేరు, అందరు స్నేహితులు తరుచు పిలిచేపేరు నిరూప్. అతను ప్రేమించిన పడతి వాణి. ఆమె అసలు పేరు శర్వాణి. ఎక్కువమంది పిలిచే పేరు వాణి, నిక్‌నేమ్ నీరజ." దమ్ము లాగాడు సస్పెన్సు.

"1955 జనవరి 20 వ తారీఖునించి 25 వరకు పుణ్యదినాలు. మాంచి యుద్ధపు రోజులు..." ఇంకా ఏదో చెప్పబోతూండగా కథలరావు అందుకున్నాడు

**Aromatic Chemicals**
**Perfumery Compounds**
**Resinoids**
**Essential Oils**

MANUFACTURED BY
**S. H. KELKAR & CO. P. LTD.**
Office : 36, Mangaldas Road, Bombay 2 BR. (Phone : 29130)
Factory : Bombay Agra Road, Mulund, Bombay 80 NB (Phone : 581398)
Hyderabad Office :
15-9-312, Shankar Mansion, Afzalganj, Hyderabad (A.P.)
KWALITY




# వాణి నా రాణి

మధ్యలోనే. "1955 లో ఏం యుద్ధం, గురూ? 1939 ఆ ప్రాంతాల్లోకదా!" అన్నాడు.

"ఆ యుద్ధంకాదు,కథలూ! ఇది ప్రేమయుద్ధం. ఆరోజుల్లో వాణి వాణిని కలుసుకుంటూ 'వాణి నా రాణి' అంటూ రాత్రనక, పగలనక కలలుగన్నాడు. తన విశాల హృదయరాజ్యానికి వాణిని రాణిగా చేద్దామనుకుని సకల ప్రయత్నాలుచేసి విఫలుడయ్యాడు. ఘోరమైన అవమానాలు పొందాడు." మరోదమ్ము లాగాడు పన్నెన్సు.

"ఏమి యా ప్రయత్నములు? ఎట్టి వా అవమానములు? వివరించునది" అన్నాడో తెలుగు మాస్టారు శిష్యుడు కడు నేర్పుగా.

"వాణిలో చెప్పుకోదగ్గ అందం లేకపోయినా, అనుకోదగ్గ ఆకర్షణ ఉంది. ముఖం నల్లగా ఉన్నా, ముచ్చటగా కోటింగు కొడుతుంది కాబట్టి కొంత కొత్తదనం కనిపిస్తుంది.

"వాణి ఎప్పుడూ 'జార్జి కాపీ' అంత బొట్టు పెడుతుంది. ఓణీ నడుంలో దోపుతుంది. సన్నగా పొడుగ్గా ఉంటుంది. స్టయిలుగా నడుస్తుంది. తుమ్మెద రెక్కల్లాంటి రెండు జడలు వేసుకుంటుంది.

"ఈ అందాలే పాణిని వాణిరూపంలో బంధించాయి. ఆమెను చూడనిదినం ఒక యుగంలా గడిచేది అతనికి. అయితే అలాంటి ఆపద సమయంలో—నిజం చెప్పుకోవాలికదా!—వాణి పాణిని కన్నెత్తిగాని, దించిగాని ఒక్కసారి అయినా, కనీసం అర్ధసారి అయినా చూడలేదని చెప్పుకోడం అనుచితం కాదు. అతనివేపు చూడేలేదన్నప్పుడు ప్రేమించిందని ఎలా చెప్పడం? కాబట్టి ఆమె అతణ్ణి ప్రేమించలేదు అని నొక్కి వక్కాణించవచ్చు.

"అదే మానవనైజంలోని విచిత్ర ప్రకృతి. మానవుడు తను కావాలనుకున్నది ఏనాడూ పొందలేడు. దూరంగా ఉన్న నునుపు కొండవేపే చూస్తాడు. కాని, దగ్గర్లో ఉన్న కొండ నున్నగా లేదంటాడు.

"డబ్బుల్లేని సమయాల్లో కూడా, జేబులో ఉన్న చుట్టకంటె, దుకాణంలో ఉన్న సిగరెట్టుమీదే మోజెక్కువ.

"అదేవిధంగా పాణి కూడా రంభ, ఊర్వశి, మేనక అనతగిన, వారిని తలదన్నిన (నిజంగా తన్నలేదు) మామయ్య కూతుళ్ళు ముగ్గురు ఉండగా, వారిని నిరాకరించి, తనకి ఏమాను కూతురు కాని వాణిని ఆరాధించాడు.

"అప్పటికే వాళ్ళ మామయ్య రెండు, మూడు ఉత్తరాలు రాశాడు. 'ఒరేయ్ మణీ! నీకు కావలసిన పిల్లని ఎంచుకోరా. నన్ను అనవసరంగా వేధించకు. ఏదో మీ అమ్మ అవస్థచూసి, మన రెండు కుటుంబాలు కలపాలని ఉంది. కాబట్టి నువ్వు ఎంత త్వరగా ఒక నిర్ణయానికి వస్తే అంత మంచిది. చాలా చాలా సంబంధాలు వస్తున్నాయి. కాని, మేనరికం వదలడం ప్రాచీన సంప్రదాయానుసారులమైన మాకు ఇష్టంలేదు' అని తన విశాల హృదయాన్ని విస్తృతంగా చూపించాడా మామ, తన మేనల్లుడికి.

**ప్రేమ అంటే ఏమిటో తెలియకపోయినా ఎవరినో ఒకరిని ఎప్పుడూ ప్రేమిస్తూ ఉండటం మాత్రమే తెలిసినవారు కొందరు ఉంటారు. ప్రేమించకుండా బ్రతకలేరు. అయినా అదృష్టవిహీనులు కారు. వారికి దురదృష్టం అంటే ఏమిటో తెలియదు. సరి!**

---

"ఆ రోజుల్లో నేనూ, పాణీ ఒకే గదిలో ఉంటూండే వాళ్ళం. చాలా ఆప్తమిత్రులం అయ్యాము. పాణి నన్ను 'మామా!' అని పిలిచేవాడు ఆప్యాయంగా. నేనూ అతణ్ణి నా అల్లుడుగానే చూసేవాణ్ణి ఆదరంగా. ఉత్తరం సంగతి వివరించాడు నాతో ఆ మరునాడు. 'జేబులో ఉన్న బీడీయే తాగు కాని, లేని సిగరెట్టు కోసం ఆశించకు' అన్నాను. కాని, ససేమిరా అన్నాడు పాణి.

"తీవ్రంగా ముఖంపెట్టి, గాంభీర్యంతో కూడిన ఉద్రేకంతో అన్నాడు: 'మామా! ఇన్నాళ్ళనుంచి స్నేహం చేసిన నువ్వు కూడా నన్ను అర్థం చేసుకోలేక పోతున్నావా? నా మనస్సు నీకు తెలియదా? ప్రేమ మన ఇష్టం వచ్చినపుడు ఒకరిమీద ప్రసరించడానికి, లేనప్పుడు అరికట్టడానికి "కరెంటు ఫ్లో" అనుకున్నావా? ఏనాడైతే నేను వాణిని చూడ్డం తటస్థించిందో, ఆనాటినించి నా మనోరాజ్యానికి వాణినే రాణిగా చేశాను. ఇంకొకరికి ఆ సింహాసనాన్ని అధిష్ఠించడానికి ఎలాంటి అవకాశాలు కాని, అర్హతలు కాని లేవు. ఏనాటికైనా వాణే నా రాణి' అని పెద్ద ఉపన్యాసం దంచాడు.

"నేను సమయోచితంగా ఒక ఉదాహరణ చెప్పాను వాడు. తను పెంచిన కుక్కకి రెండేళ్ళు అన్నాడు. నేను నాలుగని మొరపెట్టుకుంటే 'నీ మొర లాలకించడానికి ఇప్పుడు టైము లే'దన్నాడు. వాడిలోని పౌరుషం నూరుపాళ్ళు విజృంభించింది.

"వెంటనే, 'ఓరీ! ప్రేమోన్మాదీ! ఆపదసమయంలో అనునయించిన నిజమిత్రుడి సలహాలే నిరాకరించిన నీవు వాణిచే ఘోర పరాభవమును పొందుదువుగాక!' అని శపించి, సిగరెట్టు ముట్టించిన అగ్గిపుల్ల అతని పక్కకి విసిరి, ఆఫీసు దారిపట్టాను.

"ప్రేమోన్మాదులు, ధనాంధులు నిజమిత్రుల మాటలు నిరాకరించి, తుదకు పశ్చాత్తాపపడుదురు గదా!

"ఆనాటినుండి కొన్నాళ్ళవరకు నాతో మాట్లాడ్డం మానేశాడు మణి. రోజులు మామూలుగానే గడుస్తున్నాయి.

"పాణిమాత్రం తన ప్రయత్నాలు మానలేదు. వీలైనంతవరకు వాణిని సంతోషపెట్టాలని చూస్తున్నాడు. ఆమెమీద ఈగ వాలినా, ఆ ఈగను ఊరి పొలిమేరవరకు తరిమితేనే గాని నిద్రపోకుండా ఉన్నాడు. రోజూ బస్సులో ఆమె వెనకసీట్లోనే కూర్చుంటాడు. ఆమె రెండు జడలకేసి ఎంతో ఆప్యాయంగా చూస్తూ, మెల్లిగా ఆమెకి వినిపించేలా ప్రేమగీతాలు పాడేవాడు. 'వాణి నా రాణి' అంటూండేవాడు. కాని వాణి ఇవేమీ పట్టించుకోలేదు.

## రాయప్రోలు కృష్ణ

"ఒకరోజు పాణికి మామ దగ్గరనించి ఉత్తరం వచ్చింది, తను బయలుదేరి వస్తున్నట్లు, ఆ సాయంత్రం ట్రెయినుకి పాణిని రమ్మనమని.

"సాయంత్రం ఆరుగంటలకు బయలు దేరాడు పాణి స్టేషనుకి. వాళ్ళ మామయ్య రాబోయే ట్రెయిను ఏడుగంటలకు కాని రాదు. కాబట్టి చాలా నెమ్మదిగా, రిక్షాలలోనూ, టాక్సీలలోనూ వెళుతున్నజనాన్నిచూస్తూ నడుస్తున్నాడు పాణి. అంతలో తనపక్కనించే వెళుతున్న టాక్సీలో వాణి కనిపించింది. వెంటనే టాక్సీ ఆపి అందులో ఎక్కిపోయాడు, మామయ్యని, స్టేషన్ని మరిచిపోయి, వాణి ఎక్కడ దిగితే అక్కడ దిగుదామన్న ఉద్దేశ్యంతో. ఆమెపక్కనే ఒక ముసలామె కూడ ఉంది. మూడువంతులు వాళ్ళ మామ్మగారు కావచ్చను కున్నాడు పాణి.

"బస్సుస్టాండు దగ్గర ఉన్న ఆంజనేయస్వామి కోవెల దగ్గర టాక్సీదిగారు మామ్మా మనవరాళ్ళు. వారితోపాటే దిగాడు పాణి. హాండ్‌బాగులోనించి డబ్బులుతీస్తున్న వాణిని వారించి, తన జేబులో డబ్బులు తీసి చెల్లించాడు టాక్సీ ఛార్జి.

"టాక్సీవాడు ఇచ్చిన చిల్లర డబ్బులు పుచ్చుకుని జేబులో వేసుకున్నాడు. తరవాత వాణి మామ్మకోసం పక్కకి చూసి, కెవ్వుమన్నాడు. అక్కడ లేరు వాళ్ళు. గాభరాపడి చుట్టూ కలయజూశాడు. కనుచూపుమేర ఎక్కడా కనిపించలేదు వాళ్ళు. అంతలోనే జ్ఞాపకం వచ్చి, పక్కనున్న దుకాణంలో పళ్ళు, తాంబూలంకొని కోవెలలోకి వెళ్ళాడు. మామ్మగారు పళ్ళుచూసి మహ సంతోషించారు. కోవెల పని పూర్తి అయిన పిదప క్షేమంగా వారిని ఇంటికి దిగబెట్టాడు పాణి. ఈవిధంగ పాణి తన పలుకుబడిని వాణిపై పెంచుకున్నాడు. ఇక ఆమెకు తన ప్రేమని గురించి వెల్లడించడమే తరవాయి.

"రోజు రోజుకి ఆమెకు సన్నిహితుడుకావడం మొదలు పెట్టాడు. కాని నేను మొదట చెప్పిన ప్రకారం వాణి మాత్రం పాణిపై ఎట్టి ఆశాసౌధాలు నిర్మించు కోలేదు."

ఆరిపోయిన సిగరెట్టు అంటిస్తున్న సన్యాసిని ఉద్దేశించి, "మరి మణిలేక పాణి వాళ్ళ మామయ్య సంగతేమిటి, గురూ? ఆఖరికి ఆయన వచ్చాడా, లేదా?" అన్నాడు కథలరావు.

"కథలూ! మాంచి రంజులో కథ ఉన్నప్పుడు చొప్పదంటు ప్రశ్నలు వెయ్యకు. నీకు లక్షా తొంభై సార్లు చెప్పాను. వాళ్ళ మామయ్య పాత్ర ముఖ్యం కాదు, అతని సంగతి మనకి అనవసరమని. అతను రాలేదు. ఏవో అర్జెంటు పనులు ఉండడంవల్ల రాలేక పోయానని రెండురోజుల తరవాత ఓ ఉత్తరంముక్క రాస్తే, అది వారం రోజుల తరవాత మా గదికి చేరుకుంటే, వాణి ప్రేమలో పడ్డ పాణి, పదిహేను రోజుల తరవాత చూడ్డం తటస్థించింది. దానికేంలే! అసలు కథకి రా" అన్నాడు సన్యాసి చివ్వరైన సిగరెట్టు పక్కకి విసురుతూ.

"చొప్పదంటు ప్రశ్నంటే ఏమిటి, గురూ?" అడిగాడు కథలరావు.

"ఇప్పుడు నువ్వు వేసిందే" అన్నాడు చిరాగ్గా సన్యాసి.

ఇంకా ఏమైనా ప్రశ్నలు వేస్తే, సన్యాసిలో కథ ఆపి, ఏ సిగరెట్లయినా తెమ్మంటాడన్న భయం కొద్దీ మౌనం దాల్చాడు కథలరావు.

కొత్త సిగరెట్టు వెలిగించిన సన్యాసి నూతనోత్సాహంతో చెప్పనారంభించాడు.

"ఒకరోజు సాయంకాలం బస్సు దిగి పాణి గబగబా నడుస్తున్నాడు. అంతలోనే వెనుకనించి 'మిస్టర్ పాణి!' అన్న పిలుపు సుమధురంగా వినిపించింది. ఆశ్చర్యంతో వెనుదిరిగి చూశాడు. 'మిమ్మల్నే' అంది ఆ కంఠం. ఎప్పుడూ తనతో మాట్లాడని వాణి పిలుపుతో స్తంభించిపోయాడు పాణి.

'మీరు మా ఇంటికి ఈ సాయంత్రం టీకి రావాలి' అంది వాణి చిరునవ్వుతో.

'థాంక్సు. తప్పకుండా వస్తాను' అన్నాడు పాణి. బస్సు రావడంవల్ల విడిపోయారు ఇద్దరూ.

"ఆరోజు హుషారుగా ఉన్న పాణి గబగబా టాయిలెట్ అయి, సన్నగా ఈలపాట పాడుకుంటూ తరలి పోయాడు. మా ఇద్దరికీ మాటల్లేవుగా? కాబట్టి 'ఏమిటి సంగ'తని నేను అడగాలేదు. అతను 'ఇదీ సంగతి' అని చెప్పనూలేదు.

"స్టౌమీద స్వయంగా తయారు చేసుకున్న కాఫీ తాగబోయేసరికి తలుపు చప్పుడయింది. ఎవరో ఒక యాభై ఏళ్ళ వయసు దాటిన, అయిదేళ్ళవాడు జబర్దస్తీగా లోపల ప్రవేశించి, కుర్చీలో కూర్చున్నాడు. నల్లగా, లావుగా ఉన్నాడు. చత్వారపు కళ్ళజోడు ఒకటి పెట్టుకున్నాడు.

"మర్యాదకి కలుపుకున్న కాఫీలో సగం అతనికిచ్చి,

(తరువాయి 61 వ పేజీలో)

## బలిపీఠం

**శ్రీమతి** ముప్పాళ రంగనాయకమ్మ రచించిన 'బలిపీఠం' నవల 1965 సంవత్సరానికి ఉత్తమ నవలగా నిర్ణయించి ఆ సంవత్సరం చిన్నకథ ఆధునిక కవిత బహుమతిని ఇస్తుంది ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ. ఈ బహుమతి క్రింద వేయిన్నూటపదహారు రూపాయలు ఇవ్వడం జరుగుతుంది.

శ్రీమతి ముప్పాళ రంగనాయకమ్మను ఈ సందర్భంలో అభినందిస్తున్నాము.

'బలిపీఠం' నవలను మొదట ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో సీరియల్‌గా ప్రచురించిన విషయం పాఠకులకు విదితమే.

# వాణి నా రాణి

(19 వ పేజీ తరువాయి)

సనం సేపు తీసుకున్నాను. ఖాళీచేసిన కాఫీగ్లాసు కింద పెడుతూ 'ఈ కాఫీ మర్యాదలకేంగాని, అబ్బాయి! నీతో చిన్నపని ఉండి వచ్చాను. ఒకే ఒక ప్రశ్న నిన్ను అడుగుతాను. ఆలోచించుకుని సరిగా సమాధానం చెప్పు' అన్నాడా ఆగంతుకుడు.

"ఎప్పుడూ కని, విని ఎరగని ఆ రూపాన్ని ఇంకో సారి పరీక్షించి, అతని కర్ర విరుపు మాటలకి వస్తున్న కోపాన్ని అణుచుకుని, 'ఏమిటా ప్రశ్న?' అన్నట్టుగా ముఖం పెట్టి చూశాను అతనివేపు చిరాగ్గా.

'నీకు ఈ ఊళ్ళో ఉండాలన్న ఉద్దేశం ఉందా, లేదా?' అన్నాడు నావేపు కోపంగా చూస్తూ.

"సబబూ, సందర్భంలేని అతని మాటలు వింటూంటే ఉద్రేకం ఎక్కువై, చేతిలో కాఫీగ్లాసుతో అతని ముక్కుమీద ఒకటి వడ్డించాలి అనిపించింది. అయినా మర్యాదకోసం ఉద్రేకాన్ని అపుకుని, 'క్షమించాలి.' మీ మాటలు అర్థంకావడంలేదు" అన్నాను.

'అవును. ఎలా అర్థం అవుతాయి? ఆడపిల్లల్ని వెంటాడ్డం అర్థం అవుతుంది గాని నీలాంటివాళ్ళకి" అన్నాడు ఉద్రేకంతో.

"అయోమయంగా ఉన్న అతని మాటలు ఎంతగా ఆలోచించినా అర్థం కావడంలేదు నాకు.

"అంతలోనే అతను లేచి, నా చొక్కా కాలరు పట్టుకున్నాడు. గట్టిగా నన్ను ఊపి, 'నిజం చెప్పు. మా వాణిని నువ్వేమన్నావు? సంసార స్త్రీలను ఇలాగ రచ్చకి ఈడ్చడం నీకు ఏమైనా బాగుందా? నీకూ చెల్లెళ్ళు, అక్కలు ఉండే ఉంటారు. ఇదేనా నువ్వు వాళ్ళకి ఇచ్చే గౌరవం, మర్యాదాను? చెప్పు, నువ్వు మర్యాదగా ఈ ఊరు విడిచిపెట్టి వెళ్ళిపోతావా? లేకపోతే పోలీసులకి అప్పగించమన్నావా?' అని నన్ను గుంజాడు. కొట్టడానికి చెయ్యి ఎత్తాడు.

"ఆ గుంజడంలో చొక్కా కొంతవరకు బర్రుమని చిరిగిపోయింది. నాకు చెప్పలేనంత కోపం వచ్చింది. నేను తలుచుకుంటే ఆ ముసిలివాణ్ణి చితగ్గొట్టడం ఎంతపాటి?

"వెంటనే 'ఆగండి!' అని ఒక పెద్ద కేకేసి, అతని పట్టు విడిపించుకుని, దూరంగా ఒక తోపుతోశాను. ఆ తోపుతో కుర్చీవెనకాల వెళ్ళిపడ్డాడు. కళ్ళజోడు ముక్కముక్కలైపోయింది.

'మీరు ఎవళ్ల ఇంటికి వచ్చి, ఎవరితో జట్టీ ఆడి, ఎవర్ని కొట్టడానికి ప్రయత్నంచేశారో తెలుసా? పోలీస్ ఇన్‌స్పెక్టరు మిస్టరు సన్నెన్సుతో. నేను తలుచుకుంటే ఈ క్షణంలో మిమ్మల్ని రచ్చకీడ్చి, పరువు నష్టం దావావేసి, కోర్టుకి ఎక్కించగలను! అప్పుడు, ఇంతసేపూ మీరు లెక్చరిచ్చిన, మీ పరువు, ప్రతిష్ఠ మంట కలవవలసిందే. ఎవడో అర్భకుడు మిమ్మల్ని రచ్చకీడ్చాడని చెప్పారే, ఇప్పుడు మీ అంతట మీరే నలుగుర్లోకి రావలసి వస్తుంది. అప్పుడు ఏ గౌరవాన్నయితే మీరు భద్రంగా దాచుకోవాలనుకుంటున్నారో దాన్నే మీ చేతులతో మీరే పోగొట్టుకోవలసి ఉంటుంది. పూర్తి వివరాలు తెలుసుకోకుండా, ఇలా ఎవరింటికి పడితే వాళ్ళింటికి వెళ్ళిపోయి, పరువు, మర్యాద లేకుండా వాళ్ళని అవమానించడం, మీలాటి మర్యాదస్థులకి మంచిదికాదు!'

"అంతలోనే పాణి, పాలిపోయిన ముఖంతో, రేగిన జుట్టుతో ప్రవేశించి, మా ఘర్షణ విని, ఆ ముసలాయన సంగతి గ్రహించి, నావేపు తిరిగి, 'ఏం గురూ! ఏమిటి ఘరణ? ఏం జరిగింది?' అన్నాడు. వివరించాను నేను.

"వెంటనే పాణి అందుకొని, ముసలాయన వేపు తిరిగి, 'అవునండి. ఇదేనా మీలాంటి పెద్దమనుష్యులు చేయవలిసిన పని, మర్యాద ఇచ్చి, మర్యాద తీసుకోవాలి గాని' అని ఊరుకుని, నావేపు తిరిగి 'గురూ! మనం ఊరుకుంటే లాభంలేదు. పోలీస్ రిపోర్టు ఇవ్వాలి. లేకపోతే ఇలాంటి పెద్దమనుష్యులకు బుద్ధి రాదు. ఉండు. ఇప్పుడే నే వెళ్ళి పోలీసులను తీసుకువస్తాను' అని వీధిగుమ్మంవేపు పరిగెత్తబోతూండగా, వాణ్ణి పట్టుకుని అరికట్టాను.

"అంతలో ఆ ముసలాయన సర్దుకుని లేచి, 'క్షమించండి, ఇన్‌స్పెక్టరుగారూ! తెలీక తప్పు అర్థంచేసుకుని ఇలా చేశాను. అనవసరంగా పోలీసు రిపోర్టు ఇచ్చి, నన్ను రచ్చకీడ్చకండి. మీకు ధర్మం ఉంటుంది' అని బ్రతిమాలాడు. మేమూ ఊరుకున్నాం. తరవాత అతని దారిన అతను వెళ్ళిపోయాడు.

"వెంటనే పాణి, నాకాళ్ళమీదపడి 'క్షమించు, గురూ! నీ మాటలు ధిక్కరించి, గుడ్డిగా ప్రవర్తించి, అవమానానికి గురి అయ్యాను' అన్నాడు.

'ఏమిటి అయిందేమిటి?' అన్నాను.

'సాయంత్రం బస్సుదిగి వచ్చేస్తూంటే, వాణి కనిపించి వాళ్ళింటికి టీకి రమ్మంది. వెళ్ళాను. తీరా వెళ్తే అక్కడ......అనుకోని సంఘటనే ఎదురయింది. నేను వెళ్ళేసరికి, వాణి వాళ్ళన్న వీధి గుమ్మంలో పేపరు చదువుకుంటున్నాడు. నన్ను కూర్చోపెట్టి లోపలికి వెళ్ళి, డ్రెస్‌చేసుకుని వచ్చి, "పదండి, అలా షికారు వెళుతూ మాట్లాడుకుందాం" అన్నాడు. వాణి ఎక్కడా కనిపించలేదు. "సరే, పదండి" అని లేచాను.

'ఇద్దరం అలా హైస్కూలు గ్రౌండ్సువరకు నడిచి వెళ్ళిన తరవాత, అక్కడి సిమెంటు గచ్చుమీద చతికిలబడ్డాము. "చూడు బ్రదర్, నీ పేరేమిటో నాకు తెలియదు. కాని నీకు ఒక సంగతి చెప్పాలనుకుంటున్నాను. మా వాణిని నువ్వు ప్రేమించావన్న సంగతి ఈవేళే మా వాణిద్వారా తెలిసింది. కాని మాకో మేనరికం ఉంది, కాబట్టి నీ ఆశ అడియాసే. ఇకనించి అయినా జాగ్రత్తగా ఉండడం మంచిది" అని లేచి గబగబా వెళ్ళిపోయాడు.'

'ఇక నా సంగతి ఏంచెప్పేది, గురూ! లోకం అంతా చీకటైపోయింది, గుండె పగిలినంత పని అయింది. నా అన్న వస్తువుని ఎవరో బలవంతంగా నా చేతుల్లోంచి లాక్కు వెళ్ళిపోతున్నట్టనిపించింది. జీవితం నిష్ప్రయోజనమనిపించింది. నీతో ఈ సంగతి చెప్పేసి వెళ్ళిపోదామన్న ఉద్దేశ్యంతో ఇంటికి వచ్చేసరికి ఇక్కడ మరో సంఘటన ఎదురయింది. ఆ ముసలాయనే వాణి తండ్రి.' వాపోయాడు పాణి.

"ఇక ఆ తరవాతి కథ రైలు చక్రాల్లా కదిలిపోయింది గబగబా." కొంతసేపు ఆగాడు సన్నెన్సు.

"వారం రోజుల తరవాత నేను, పాణి కలిసి వాళ్ల ఊరు వెళ్ళాము, సెల్లాళ్ళ సెలవుపెట్టి. ఇంటికి వెళ్లిన వెంటనే పాణి వాళ్ళమ్మతో, 'మామయ్య కూతుళ్ళలో ఎవర్ని అయినా సరే తను పెళ్ళి చేసుకుందుకు రెడీ' అన్నాడు. కానీ అప్పటికే వాళ్ళకి పెళ్ళిళ్ళు అయిపోయినట్టు వాళ్లమ్మ చెప్పింది. తక్షణమే పాణి జ్వరం పెట్టుకుని మంచంపట్టాడు. మరి కొన్నాళ్లకి మందులు తిన్న తరవాత మామూలు మనిషి అయ్యాడు. కానీ మంచం వదల్లేదు. వదిలి రారా అంటే 'వదల'నని ఒకటే మంకు పట్టుపట్టాడు.



యక్షి

చిత్రం — జోసెఫ్ కర్జన్ (మద్రాసు—8)

"పెళ్లిని గురించి బెంగపెట్టుకున్నాడని గ్రహించి

వాళ్ళమ్మ, వెంటనే 'ఒరేయ్ మణీ! నీ కిష్టం అయితే మరో మామయ్య కూతురుందిరా. నల్లగా ఉన్నా బాగాన్నే ఉంటుంది. నీకు నచ్చుతుందో లేదో? కానీ పాలా బీదవాళ్ళు, కట్నం, అదీ ఇవ్వలేరు. పిల్లమాత్రం సుగుణాల కుప్ప' అంది. పాణి, మంచాన్ని వదిలి వాళ్ళమ్మని పట్టుకున్నాడు. ఆ మామయ్యకి వెంటనే ఉత్తరం రాయించాడు, తను ఆ పిల్లని పెళ్ళాడతానని, ఎవరో ఒకలతను వచ్చి పిల్లని అప్పచెప్పవలసిందని, అట్టే ఆడంబరాలు, అనవసరపు ఖర్చులు లేకుండా రిజిస్టర్ మారేజ్ చేసుకుంటానని.

"అప్పటినించి పాణి ఒకవిధమైన ఆనందంతో, తృప్తిగా, హాయిగా, తేలిగ్గా తిరగడం ప్రారంభించాడు. ఒకరోజు సాయంకాలం ఇద్దరం సినిమాకి వెళ్ళాము. ఇంటికి వచ్చేసరికి పదిగంటలు అయింది. సావిట్లో పాణి వాళ్ళమ్మ, ఇంకెవరో లావుపాటి ఆవిడ కబుర్లు

## వాణి నా రాణి

చెప్పుకుంటూ, తాంబూలాలు వేసుకుంటున్నారు.


'ఒరేయ్ మణీ! అత్తయ్యరా!' అంది పాణి వాళ్ళమ్మ.

'మణి ఇంతవాడయాడే! ఎప్పుడో చిన్నప్పుడు చూశాను. నత్తకాయంత ఉండేవాడు. పనులు చేసుకో నీకుండా "అత్తా! అత్తా!" అంటూ కాళ్ళలోపడేవాడు. ఎంతవాడయ్యాడే ఇప్పుడు! ఏదో ఒక్కగా నొక్కడైనా, నిజంగా పేరుకు తగ్గట్టు మణేనమ్మా. ఎందుకు తక్కెడు రాళ్ళు, ఒక రత్నం చాలదూ?' అంది పాణి కాబోయే అత్తగారు పదిలంగా.

'పదండి నాయనా! భోంచేద్దురు గాని, కబుర్లకేం ఎక్కడికీ పోవు.'

స్వాగతం

చిత్రం—వై. హనుమాన్ సూరి (హైదరాబాదు)



"భోజనాలు అయిపోయిన తరవాత మంచాలమీద కూర్చున్నాం. పెళ్ళికూతురు జాడ ఎక్కడా కనిపించ లేదు. పాణికూడా అదే దృష్టితో, తన దృక్కులను అన్ని గదులవైపు సారించాడు. కాని ఎక్కడా కని పించలేదు.

"ఆఖరికి ఉండబట్టలేక 'పిన్నిగారూ, మా చెల్లె లెక్కడ' అని అడిగేశాను.

'నిన్న రాత్రి ట్రెయినులో నిద్రలేదు. వెంటనే భోంచేసి పడుకుంది నాయనా ఆ మూల' అన్నా రావిడ.

"ఇంతసేపూ బెడ్డింగు అనుకున్న ఆమునుగు, పాణికి కాబోయే సతీమణి అని తెలిసింది. కాబోయే పెళ్ళి కొడుకు పాణి, కొత్త ఊహల్లో తేలి, మత్తుగా మరుక్షణంలోనే నిద్రపోయాడు, మా మాటలు ఎంత జోరుగా సాగినా. ఆ వియ్యపురాళ్ళు ఇద్దరూ ఎంత సేపు మాట్లాడుకున్నారో తెలియదు. నాకుమాత్రం నిద్రపట్టేసింది పన్నెండుకి సరిగ్గా.

"ఆ మరునాడు ఉదయాన్నే లేచి, కాఫీలు తాగు తూంటే పిన్నిగారువచ్చి, 'బాబూ, అనవసరంగా ఆ రిజిస్ట్రారు ఆఫీసు, అవీ ఎందుకు, నేనూ, మీ అమ్మ అసలు పెద్దలం ఉన్నాం కాబట్టి ఇక్కడే దేవుడి గుళ్ళో చెరో పూలదండ వేసుకోండి చాలు' అన్నారు.

"ఆ సలహా బేషుగ్గా నచ్చింది పాణికి. గబగబా స్నానం అదీ చేసుకుని, కొత్తబట్టలు వేసుకుని, పూలదండ వేయడానికి సిద్ధంగా కూర్చున్నాడు. అంతట్లోనే పెళ్ళికూతురు కూడా పైసరంజామాతో తయారై పాణిలా కూర్చుంది.

"పాణికి ఆ సందర్భంలో పెళ్ళికూతురు ఎలా ఉంటుంది? తనకు నచ్చేవిధంగా ఉందా లేదా? అన్న తలంపే లేదు. వెంటనే దండ పట్టుకుని బయలు దేరాడు. అతని వెనకే నేనూ వెళ్ళాను, మగపెళ్ళివారి తరఫు తీవితో. పెళ్ళికూతురు మేము వెళ్ళేసరికి, దేవుడువేపు తిరిగి నిశ్చలభక్తితో నమస్కరించి ధ్యాని స్తూంది. అంతవరకు ఆవిడ దర్శనభాగ్యం కలగలేదు. పాణిచేతకూడా దేవుణ్ణి ధ్యానింపజేశారు ఆ తల్లులు. ఇక దండలు వేసుకోవడమే తరవాయి...." అవ లించాడు మిస్టర్ సస్పెన్సు.

సస్పెన్సుతో ఊగిపోతున్న కథలరావు దఢేలుమని కిందపడిపోయి, వెంటనే లేచి, కుర్చీమరింతగా సస్పెన్సుకు దగ్గిరగా జరుపుకుని, చెవుల ధూళి దులుపుకుని కూర్చున్నాడు, ఊపిరి పీల్చకుండా.

"అప్పుడు సరిగ్గా ఉదయం పదిగంటలు అయింది. 'మణీ! నువ్వు వెయ్యాలి దండ మొదట.' హెచ్చరించారు పిన్నిగారు. తల వంచుకున్న పెళ్ళికూతురు మెడలో దండవేశాడు పాణి. తరవాత పెళ్ళికూతురు కూడా వేసింది. తల ఎత్తుకుని ఒకరి నొకరు చూసుకున్నారు. పాణి ఒక్కసారి సంభ్రమాశ్చర్యాలతో మునిగిపోయాడు! వెంటనే 'వాణీ!' అంటూ ఆమెను అమాంతం కౌగ లించుకున్నాడు.

"వియ్యపురాళ్ళు ఇద్దరూఆశ్చర్యంతో నోళ్ళు నొక్కు కున్నారు. 'బావా!' అంది వాణి మెల్లిగా.

'వాణి నా రాణి' అని గొణిగాడు పాణి వాణి చెవిలో."

★